ప్రజల మాట ప్రగతి బాట





### కాంగ్రెస్ పేదలను పట్టించుకోలె..

సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికీ పెద్ద కొడుకే. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేతలు.. గీత కార్మికులు.. ఇలా ఎంతో మందికి పింఛన్ ఇచ్చి ఆదుకుంటుండు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించి చేసింది ఏమి లేదు. పేదలను పట్టించుకున్న పాపానపోలేదు. కాంగ్రెస్ వాళ్లు ఉన్నప్పుడు ఇచ్చిన పింఛన్ ఎటు సరిపోక ఇబ్బందులు పడేది. ఇప్పుడున్న బీజేపీ దేశాన్ని దోచుకుతింటానికే చూస్తుంది. పేదల గురించి ఆలోచించే తత్వం లేదు. సీఎం కేసీఆర్ మళ్లీ గెలుస్తాడు. వృద్ధులమంతా కారు గుర్తుకే ఓటు వేస్తాం. మళ్లీ అధికారంలోకి రాగానే పింఛన్ పెంచుతామన్న కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు.


– కే జంగయ్య(మాడ్గుల)



### పింఛన్ పెంచుతామనడం సంతోషకరం

ఇంటికి పెద్ద కొడుకులాగా సీఎం కేసీఆర్ ప్రతి నెలా పింఛన్ ఇస్తున్నడు. ముందున్న సర్కారోళ్లు రూ.200 ఇస్తే అవి సరిపోయేవి కాదు. నాకు నెలకు వచ్చే రూ.2వేలతో ఎన్నో పనులకు పైసలు ఉపయోగపడుతున్నాయి. పేదోళ్ల కష్టాలు తెలిసిన కేసీఆర్ సార్ పింఛన్ పైసలు అందించి ఆదుకుంటుండు. మళ్లీ అధికారంలోకి రాగానే పింఛన్‌ను పెంచుతామని చెప్పడం సంతోషంగా ఉన్నది. పేదల కష్టాలు అర్థం చేసుకునే సీఎం కేసీఆరే మాకు కావాలి. మళ్లీ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించుకుంటాం. సీఎం కేసీఆర్ సారుకు రుణపడి ఉంటాం.

– వడ్ల పద్మమ్మ, సర్దార్‌నగర్ (షాబాద్)





# కొండంత ఆసరా

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఆసరా పింఛన్ల పుంపుపై ఉమ్మడి జిల్లావ్యాపంగా హర్షాతిరేకాలు

- ఆపన్నులను ఆదుకుంటున్న సర్కారు పింఛన్లు
- సీఎం కేసీఆర్ పాలనలో భారీగా పెరిగిన పింఛన్లు
- మరోసారి పెంచుతామని మ్యానిఫెస్టోలో వెల్లడి
- వెల్లువెత్తుతున్న హర్షం.. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటామంటున్న లబ్ధిదారులు

రంగారెడ్డి, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతిపక్షాలు దిమ్మె తిరిగేలా చేస్తున్నది. సీఎం ప్రకటించిన మరుక్షణమే మ్యానిఫెస్టో గ్రామస్థాయిలోనూ ప్రజల మదిలోకి చొచ్చుకెళ్లింది. పేదలపై సీఎం కేసీఆర్ చిత్తశుద్ధికి ఈ మ్యానిఫెస్టో అద్దం పడుతుందనే అభిప్రాయం అన్నివర్గాల నుంచి వ్యక్తమవుతున్నది. ముఖ్యంగా ఆసరా పింఛన్ పెంపు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నది. ఐదేండ్లలో ఏటా రూ.500చొప్పున పెంచి ఆసరా పింఛన్‌ను రూ.5,016కు, దివ్యాంగుల పింఛన్‌ను ఐదేండ్లలో రూ.6,016కు పెంచుతామని ప్రకటించడంపై లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. దీంతో బీఆర్ఎస్‌కు ఓటు వేసి సీఎం కేసీఆర్ రుణం తీర్చుకుంటామని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

**'ఆసరా'తో కొండంత ధీమా..**

పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ఇదే క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించారు. ఆపన్నులకు కొండంత ధీమా కల్పించేందుకు ఆసరా పింఛన్‌ను రూ.2,016 నుంచి రూ.6,016కు పెంచనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే రూ.2,016 ఆసరా పింఛన్‌ను రూ.3,016కు పెంచి, ప్రతి ఏటా పెంచుతూ ఐదేండ్ల నాటికి రూ.5,016 చొప్పున పింఛన్ అందజేస్తామని స్పష్టం చేశారు. దివ్యాంగుల పింఛన్‌ను ఇటీవలనే ప్రభుత్వం రూ.4,016కు పెంచగా రానున్న ఐదేండ్ల కాలంలో దీన్ని రూ.6,016కు పెంచుతామని ప్రకటించారు. ఇది ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నది. రంగారెడ్డి జిల్లాలో వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు 2,02,129 మంది ఫించన్‌ను పొందుతుండగా.. ప్రభుత్వం ప్రతి నెలా రూ.49.6కోట్లను వెచ్చిస్తున్నది.

ఫించన్ పెంపు వల్ల ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ ఖర్చుకు వెనుకాడని సీఎం కేసీఆర్ పేదలంతా గౌరవప్రదంగా బతికేలా మ్యానిఫెస్టోలో చేర్చారు. ఇది పింఛన్ లబ్ధిదారుల్లో సంతోషాన్ని నింపుతున్నది.

**మన కోసం మ్యానిఫెస్టో**

### సీఎం కేసీఆర్ పింఛన్ ఇస్తూ అదుకుంటుండు..



కొడుకులు లేని నన్ను సీఎం కేసీఆర్ కన్న కొడుకులా అదుకుంటుండు. నెలనెలా వచ్చే పింఛన్‌తో ధైర్యంగా బతుకుతున్నా. కన్నబిడ్డలే పట్టించుకోని ఈ రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం దిక్కులేనివారిని, అసహాయులను పట్టించుకుని బతుకుపై భరోసా ఇస్తున్నది. ప్రస్తుతం మ్యానిఫెస్టోలో రూ.5వేల పింఛన్ ఇస్తామనడం చాలా సంతోషకరం. ఇలాంటి సాహసం ఇప్పటి వరకు ఏ ప్రభుత్వమూ చేయలేదు. సీఎం కేసీఆర్ చల్లంగ ఉండాలె. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి. ఎవరు ఎన్ని చెప్పినా మాకు అండగా ఉండే పార్టీ వెంటే ఉంటాం. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ సారును గెలిపించుకుంటాం.

– జంగ అంజమ్మ, జంగోనిగూడ (నందిగామ)

### నా ఓటు నా పెద్దకొడుకుకే వేస్తా..



నాకు ఏ పని చేతకాని రోజునుంచి పైసల కోసం సాన ఇబ్బందులు పడిన. కాంగ్రెస్ సర్కారు ఉన్నప్పుడు నెలకు రెండు వందలే ఇస్తుండే. అవి ఆకు, పోకలకు కూడా సరిపోయేవి కావు. కొడుకులు, కోడళ్లను అడిగితే చీదరించుకుంటుండ్రి. సీఎం కేసీఆర్ వచ్చినంక రెండు వేలు ఇస్తున్నరు. నా కొడుకులు, కోడళ్లు అడుగకముందుకే తమలపాకులు, సున్నం, పోకలు అన్ని తెచ్చి ఇస్తుండ్రు. ఈ పుణ్యం నా పెద్ద కొడుకు కేసీఆర్‌దే. ఈ ఓట్ల పండుగప్పుడు ఎవరెవరో వచ్చి ఏదో చెబుతారు. అవన్ని నేను పట్టించుకోను. నా ఓటు నా పెద్ద కొడుకు కేసీఆర్‌కే వేస్తా. కారు గుర్తు గుర్తున్నది.

– సన్నాయి ఎల్లమ్మ, వృద్ధురాలు, ముకునూరు (ఇబ్రహీంపట్నం రూరల్)

### దివ్యాంగులంతా రుణపడి ఉంటారు..



రాష్ట్రం ఏర్పాటు తర్వాత దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. రూ.4,016 పింఛన్ ఇస్తుండడంతో సమాజంలో గౌరవం దక్కింది. నేను బట్టలు కుడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నా. గత పాలకులు అందించిన చాలీచాలని పింఛన్‌తో ఇబ్బందులు పడ్డాను. ఎన్నికల మ్యానిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది పింఛన్ పెంచుతామని హామీ ఇవ్వడం అభినందనీయం. గత ప్రభుత్వాలు దివ్యాంగులను పట్టించుకోకపోవడంతో ఎన్నో కష్టాలు పడ్డాం. దివ్యాంగులను అన్ని విధాల ఆదుకుంటున్న సీఎం కేసీఆర్‌ని వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకుంటాం.

–వరికుప్పల వెంకటేశ్ (కడ్తాల్)

### సీఎం కేసీఆర్ సారూ సల్లంగా ఉండాలి..



కేసీఆర్ సారు సల్లంగా ఉండాలి. అసరా పథకం ఎంతో ఆదుకుంటున్నది. గతంలో కాంగ్రెస్ పాలనలో రూ.200 ఇచ్చేది కనీసం ఆకు వక్కకు కూడా సరిపోయేవి కావు. కేసీఆర్ వచ్చాక పింఛన్ డబ్బులతో బతుకుతున్నాం. ఎవరు ఎన్ని చెప్పినా మేము మాత్రం కారు గుర్తుకే ఓటు వేసి కేసీఆర్‌ను గెలిపిస్తాం. మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాం.

– విస్లావత్ శాంతీబాయి, మైలారం ముందలితండా (ధారూరు)

### ఆసరా మాకు భరోసా



ఏ ప్రభుత్వాలు ఆలోచించని విధంగా సీఎం కేసీఆర్ ఆలోచన చేస్తుండు. పేదల కష్టాలను గుర్తించి ఆసరా పింఛన్ ఇస్తూ మాలో కొండంత ధైర్యాన్ని నింపారు. కారుగుర్తు గెలుస్తే రూ. 5వేలు ఇస్తామని చెప్పడం సంతోషంగా ఉన్నది. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలి. సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

– సునీత, షాద్‌నగర్ టౌన్

### సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం



ఆసరా పథకం కింద పింఛన్లు అందించి ఆదుకుంటున్న కేసీఆర్‌ను ప్రజలకు ఎప్పటికీ మరిచిపోరు. మొదట నుంచి పింఛన్‌ను పెంచుతూ వస్తున్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే పింఛన్ పెంచుతామనడం సంతోషకరం. ప్రభుత్వం అందిస్తున్న ఫించన్‌లు పేదోళ్లకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. సీఎం కేసీఆర్‌కు మేమంతా రుణపడి ఉంటాం.

– పి.అంజయ్య, కుమ్మరిగూడ (షాబాద్)

### కేసీఆర్ దివ్యాంగుల పాలిట దైవం



ముఖ్యమంత్రి కేసీఅర్ దివ్యాంగుల కష్టాలు తెలిసిన గొప్ప నాయకుడు. గతంలో ఏ ప్రభుత్వాలు మమ్మల్ని పట్టించుకోలేదు. తెలంగాణ వచ్చాకే బతుకులు మారాయి. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో దివ్యాంగులకు రూ.6వేలకు పింఛన్ పెంచుతూ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉన్నది. ప్రస్తుతం రూ.4016లు పింఛన్ వస్తున్నది. దివ్యాంగులకు కేసీఆర్ దైవంలా నిలుస్తున్నాడు. దివ్యాంగులమంతా కారు గుర్తుకే ఓటు వేస్తాం.

– శ్రీకాంత్, తిరుమల కాలనీ (షాద్‌నగర్ రూరల్)

### పింఛన్‌తో బతుకుతున్నాం..



వృద్ధులు, ఒంటరి మహిళలకు పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్న దేవుడు కేసీఆర్. నాకు కూతురు, కొడుకు ఉన్నారు. కొడుకు పొట్ట కూటి కోసం హైదరాబాద్‌లో ఆటో నడుపుకొంటు జీవనం కొనసాగిస్తున్నాడు. కూతుకు పెండ్లి చేయగా, పాము కాటుతో అల్లుడు చనిపోయాడు. కూతురు పుట్టింటిలోనే ఉంటుంది. మా ఇద్దరికీ కేసీఆర్ సారు ఆసరాగా నెలకు పింఛన్ కింద రూ.2016లు, అట్లాగే బిడ్డకు ఒంటరి మహిళ పథకం కింద రూ.3016లు ఇస్తుండు. దీంతో ఇద్దరం ఎవరిపై ఆధారపడకుండా బతుకుతున్నాం. పొలం పనులు చేసుకొని వచ్చిన దాంట్లో కేసీఆర్ సార్ పేరు చెప్పుకొని జీవిస్తున్నాం. అసరా పింఛన్ రాకుంటే మా బతుకులు ఏ విధంగా ఉండేవో ఆలోచిస్తేనే భయంగా ఉన్నది. కేసీఆర్ సారు చల్లంగ ఉండాలే. నాలాంటి వాళ్లకు ఇంటికి పెద్ద కొడుకులా ఆదుకుంటుండు. ఆయన చలవతోనే మూడు పూటల కడుపునిండా తింటున్నాం. మళ్లీ కేసీఆర్ సారే గెలువాలె.

– ఊరెంటు ఆశప్ప, పర్సాపూర్ (కొడంగల్)

### బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పేదల జీవితాల్లో వెలుగులు



తెలంగాణ వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నది. సీఎం కేసీఆర్ వృద్ధులు, వితంతువులు, మహిళలకు పింఛన్ ఇస్తూ అర్థికంగా భరోసా కల్పిస్తున్నారు. పింఛన్ డబ్బులు నెలకు సరిపోతున్నాయి. మాకు ఎవరూ ఆర్థికంగా సాయం చేయాల్సిన పని లేకుండా ఆత్మగౌరవంతో జీవించేలా సీఎం కేసీఆర్ చేశారు. తెలంగాణ రాక ముందు చాలిచాలని పింఛన్ డబ్బులతో అవస్థలు పడ్డాం. అటు పని చేయలేని దుస్థితి. ఎవరూ ఆదుకోని పరిస్థితి. ఏమి చేయాలో అర్థం కాక దేవుడిపై భారం వేసే వాళ్లం. ఇలాంటి ప్రభుత్వాన్ని నేను పుట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు చూడలేదు. సీఎం కేసీఆర్ దేవుడు. ఆయనకు ఎల్లకాలం రుణపడి ఉంటాం.

– బీరప్పాళ్ల నర్సింహులు, ఇబ్రహీంపల్లి గ్రామం (చేవెళ్ల రూరల్)

### మళ్లీ కేసీఆర్ సారే గెలువాలే..



వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులను పట్టించుకుని సరిపడా పింఛన్ ఇస్తున్న సీఎం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా వినే పరిస్థితిలో లేము. అప్పుడు అండగా ఉండనోళ్లు.. ఇప్పుడు ఎమో చేస్తామని చెబితే ఎలా నమ్ముతాము. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కరెంటు సరిగ్గా ఉండకపోయేది. సాగు నీరు లేక పొలాలు ఎండినయ్. బతుకుదెరువు లేని వలసలు పోయే పరిస్థితి ఉండేది. తెలంగాణ వచ్చినకాడి నుంచి మా బతుకులు మారాయి. అందరికీ చేతి నిండా పని దొరుకుతున్నది. మాకు వచ్చే పింఛన్ డబ్బులతో గౌరంగా జీవిస్తున్నాం. మళ్లీ అధికారంలోకి రాగానే పింఛన్‌ను పెంచుతామనడం సంతోషంగా ఉన్నది. ఈసారి కూడా నా ఓటు కేసీఆర్ సారు కారు గుర్తుకే ఏస్తా.

– పగిళ్ల సత్యమ్మ, దివ్యాంగురాలు ఇబ్రహీంపట్నంరూరల్)

### కేసీఆరే మా దేవుడు



నా వయస్సు 100 సంవత్సరాలకు పైగా ఉన్నది. గతంలో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులకు రూ.200 పింఛన్ ఇచ్చింది. పింఛన్‌ను సరిపోకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డాం. వచ్చిన డబ్బులు సైతం ఆరోగ్యం కోసం, మందులు కొనడానికి సరిపోయేవి కావు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.2016లు అందిస్తుండు. ఇప్పుడు మందుల ఖర్చు పోను ఇంకా డబ్బులు మిగులుతున్నాయి. ఏ పని చేసేందుకు శక్తి లేని మాలాంటి వారికి కేసీఆర్ అండగా, పెద్ద కొడుకులా నిలిచారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పింఛన్ బ్యాంక్ ఖాతాలో జమ అవుతున్నది. ఇప్పటి వరకు పాలించిన ప్రభుత్వాలు ఇంతలా ఆలోచన చేయలేదు. సీఎం కేసీఆరే మా దేవుడు. అందరి బాగు కోసం పని చేసే సీఎం కేసీఆర్ వెంటే ఉంటాం. కారు గుర్తుకే ఓటు వేస్తాం.

– ముష్టి రామయ్య, నారాయణపూర్ (వికారాబాద్)

### కేసీఆర్ సారు చల్లంగా ఉండాలి..



నా వయస్సు 80 సంవత్సరాలు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.200 ఇచ్చేది. పింఛన్ ఎప్పుడొస్తుందో అని పడిగాపులు కాయాల్సి వచ్చేది. వచ్చిన కూడా ఇలా వచ్చి.. అలా ఖర్చు అయ్యేవి. చిన్న చిన్న ఖర్చులకు సరిపోయేవికాదు. దవాఖానకు వెళ్లిన సరిపోయేవి కాదు. ఎన్నో ఏండ్లు పాలించినా కూడా పింఛన్ సరిపడా ఇవ్వలేదు. ఇప్పుడు సీఎం కేసీఆర్ సారు రూ.2016లు అందించడం చాలా సంతోషంగా ఉన్నది. పని చేసుకునేందుకు ఓపిక లేని మాలాంటి వారికి కేసీఆర్ సారే పెద్ద దిక్కు. సంవత్సరానికింత పెంచుతూ పింఛన్‌ను రూ.5వేలకు చేస్తామనడం బాగుంది. కేసీఆర్ సారు చల్లంగా ఉండాలి.

– చన్గోముల్ పెంటమ్మ, అత్తెల్లి (వికారాబాద్)

### ఆసరా పింఛన్లను పెంచబోతున్న సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు



తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రతి నిరుపేద కుటుంబాన్ని కడుపులో పెట్టుకొని సొంత బిడ్డల్లా చూసుకొంటున్నారు. దివ్యాంగులకు ప్రతిసారి ఏదో ఒకరూపంలో తీపికబురు చెబుతూ గతంలో జరిగిన ఎన్నికల మ్యానిఫెస్టోలో సూచించిన విధంగా ప్రతి నెలా ఆసరా పథకం ద్వారా డబ్బులను అందిస్తూ దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ప్రతి ఒక్క దివ్యాంగుడు వచ్చిన ఆసరా పింఛన్ డబ్బులతో తన కనీస అవసరాలను తీర్చుకొని కుటుంబంలో ఎవరిపైనా ఆధారపడకుండా జీవనాన్ని కొనసాగిస్తున్నారు. దేశంలోనే దివ్యాంగులను ఆదుకొన్న ఏకైక సీఎం కేసీఆర్ మాత్రమే. ఆసరా పింఛన్‌ను పెంచబోతున్న సీఎం కేసీఆర్‌కు దివ్యాంగుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

– బోయిని శంకరప్ప, బుద్దారం (పెద్దేముల్ )